వారం రోజుల్లో చీనీ రైతుల ఖాతాలల్లో ఇన్‌పుట్ సబ్సిడీ

విశాలాంధ్ర-పులివెందుల: వారం రోజుల్లో చీనీ రైతుల ఖాతాలల్లో ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం జమవుతుందని ఏఓ నాగలక్ష్మి హామీనిచ్చినట్లు కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఆయన వ్యవసాయాధికారితో ఈ విషయమై చర్చించారు. ఈ సందర్భంగా వేలూరు మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల చీనీ రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం చీనీ రైతుల పట్ల స్పందించింది అన్నారు. ఆ మేరకు ఈ నెల 8వ తేదీన చీనీ రైతుల ఖాతాలల్లో ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం జమకావాల్సి ఉందన్నారు. కానీ ఇంత వరకు ఆ మొత్తం జమకాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ అరుదెంచినా ఇంత వరకు వేరుశనగ విత్తనం పడలేదన్నారు. పదును వర్షాలు లేని కారణంగా రైతులు ఖరీఫ్‌లో సాగు చేసే వేరుశనగ పంటను కేవలం 10శాతం మంది రైతులు మాత్రమే పంట వేశారన్నారు. ఎండాకాలంలో కురిసిన పదును వర్షాలు విత్తనం సమయం వచ్చేసరికి మటుమాయమయ్యాయని రైతులు తనకు చెప్పినట్లు శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. నెలాఖరు లోపు పదును వర్షం వస్తే విత్త పడుతుంది లేదంటే ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారన్నారు. ఈ స్థితిలో చీనీ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తే కొన్త ఊరట లభిస్తుందన్నారు. ఇదే విషయాన్ని ఏవో దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇది వరకు పత్తి, ఉల్లి, కంది పంటలకు మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చిందని, వారం రోజుల్లో చీనీ రైతులకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ జమవుతుందని స్పష్టమైన హామీనిచ్చినట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతులకు న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్‌పార్టీ ఉద్దేశమన్నారు. చీనీ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయడం కాంగ్రెస్ లక్షమన్నారు. చీనీ రైతుల సమస్యల పట్ల ఏవో సానుకూలంగా స్పందించడం సంతోషమన్నారు. ఏవోకు సమస్యలను విన్నవించిన వారిలో ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు బాషా, మహేంద్ర ఉన్నారు.

దళితులకు కేటాయించిన భూములను జగనన్న స్మార్ట్ సిటీకి కేటాయించకూడదు

బహుజన్ సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జ్ సగిలి గుర్రప్ప డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గోపవరం మండలం మడకల వారి పల్లెకు చెందిన దళిత కుటుంబాలకు 1972 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా హరిజన డెవలప్మెంట్ కార్పొరేషన్ జెడ్‌హెచ్‌డిసి క్రింద 60 ఎకరాలను జగనన్న స్మార్ట్ సిటీకి నేడు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం సరైనది కాదని బహుజన్ సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప మాట్లాడుతూ జెడ్‌హెచ్‌డిసి భూములు ఉమ్మడి కడప జిల్లాలో 15 మండలాల్లో 5 వేల ఎకరాలు దళిత కుటుంబాలకు 40 సంవత్సరాల క్రితం కేటాయించారు వారి భూములకు అభివృద్ధికి నిధులు కేటాయించలేదు వారే సొంతంగా భూములను సాగులోకి తెచ్చుకోవడం పంటలు సాగు చేస్తున్న పరిస్థితి నెలకొన్నది కానీ రాష్ట్ర ప్రభుత్వం టీకేటీ భూములకు సన్న కారు చిన్న కారు రైతులకు ఇస్తున్నట్లు రైతు భరోసా పంట నష్టపరిహారం ఇతర సబ్సిడీలు కల్పించకపోవడం వల్ల దళిత రైతులు ప్రతి సంవత్సరం పంటలు పండగ పోవడం వల్ల నష్టపోతున్నారు అదేవిధంగా హెచ్‌డిసి వారికి సంవత్సరం సంవత్సరం పన్ను కట్టడం లేదని సాకుతో ఆ భూములను ఉన్నపలంగా నేడు జగనన్న స్మార్ట్ సిటీ పేరుతో అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారికి దళితులు చేతుల్లో ఉన్న భూములను దారా దత్తం చేయడం చాలా అన్యాయమని అన్నారు. మడకలవారి పల్లె దళితుల భూములను వెంటనే జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు లేనియెడల దళితుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ ఇతర దళిత గిరిజన ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు.

రాబోవు ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర -వేంపల్లె: రాగల సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి జోస్యం చెప్పారు. ఇందుకు దేశమంతటా బిజెపి ప్రభుత్వానికి వీస్తున్న ఎదురుగాలి ఓ ఉదాహరణ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇటవల బెంగళూరులో నిర్వహించిన ఇండియా కూటమి సమావేశం విజయవంతమైందన్నారు. ఈ సమావేశానికి దేశంలోని ప్రముఖ రాజకీయపార్టీలన్నీ రావడం హర్షణీయమన్నారు. అదే ఎన్‌డిఎ కూటమిలో ఒక్క బిజెపి మినహా మరేవిధమైన ప్రముఖ రాజకీయపార్టీలు కన్పించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. బిజెపి అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజా వ్యతిరేకతకు పాల్పడుతోందన్నారు. ఎక్కడా లేని విధంగా నిత్యావసరా ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ సిలెండరు ధరలు విపరీతంగా పెరిగేందుకు బిజెపి ప్రభుత్వం ప్రధాన కారణమైందన్నారు. తరచూ వాటి ధరలను పెంచుతూ సామాన్య, మధ్య, పేదలపై భారంమోపిందన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకునే అసమర్థ నిర్ణయాల వల్ల పేదల బతుకు దుర్భరంగా మారిందన్నారు. వీటి ధరలు తగ్గే అవకాశం లేకపోవడంతో పేదలు మరింత ఆందోళనకు గురవుతున్నారన్నారు. పెరిగిన ధరలను తగ్గించే ఆలోచన బిజెపి ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే పేదలు మోయలేని భారాన్ని మోస్తున్నారని వాపోయరు. వీటి పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ ఆరు సూత్రాల అమలు కార్యక్రమం ప్రారంభించేందుకు ప్రత్యేక మేనిపెస్టోను రూపొందించిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ మేనిపెస్టో ముందు టీడీపీ, వైసీపీ మేనిపెస్టోలు దిగదుడుపు అన్నారు. వంట గ్యాస్ సిలెండరు ధర కేవలం రూ.500లకే విక్రయిస్తామన్నారు. ఏడాదికి ప్రతి రైతుకు రూ.3లక్షల వరకు రుణమాఫీ, నిరుపేద కుటుంబానికి నెలకు ఆర్థికసాయం అందించడం వీటితో పాటు విభజన అంశాలను పూర్తిస్థాయిలో నెరవేర్చడం వంటి అంశాలకు కాంగ్రెస్‌పార్టీ అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారన్నారు. రాగల ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోతుందని, క్రమేణా కాంగ్రెస్‌పార్టీ దేశమంతటా విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

మానవ సేవయే తన అజెండా

ప్రతి ఒక్కరింటి పెద్ద కొడుకుగా పెద్దబాబు

విశాలాంధ్ర-నందలూరు : ప్రజా సేవే ధ్యేయంగా, మానవ సేవే మాధవ సేవంటూ తనకు తోచిన విధంగా నియోజక ప్రజలకు సాయం చేస్తున్నారు రాజంపేట యువ నాయకులు మేడా విజయశేఖర్ రెడ్డి. ఎటువంటి పార్టీలో లేకున్నా ప్రజా సేవే సొంత అజెండాగా ముందుకు సాగుతూ ప్రతి ఒక్కరిని చిన్న చిరునవ్వుతో, ఆత్మీయతతో దగ్గరవుతూ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి తనకు తోచిన విధంగా సాయం చేసుకుంటూ పోతున్నారు మేడా విజయశేఖర్ రెడ్డి. డబ్బులు ఈ రోజు వుంటాయి రేపు పోతాయి కాని మనిషే ప్రధానమంటూ ఏ ఒక్కరు కష్టాలలో వున్నా విషయం తెలియగానే తన ఇంటి ముందు ప్రత్యక్షమయి డబ్బు రూపేనానే కాకుండా తన పలుకుబడిని ఉపయోగిస్తూ సేవలందిస్తున్నారు విజయశేఖర్ రెడ్డి. ప్రజలే ముందు తర్వాతే తాను, తన కుటుంబం అంటూ నిరంతర శ్రమతో పనిచేస్తున్నారు మేడా విజయశేఖర్ రెడ్డి. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ నేనంటూ మీకున్నాను అనే నినాదంతో ప్రజలకు సాయపడుతున్నారు విజయశేఖర్ రెడ్డి. ఈయనను ప్రజలు ముద్దుగా పెద్దబాబు అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ప్రతి కుటుంబానికి తాను పెద్ద కొడుకుగా వుంటూ సాయపడుతుండడంతో ప్రతి ఒక్కరూ అలా పిలవడం అలవాటయింది. నియోజకవర్గంలోని ఏ మండలంలో చూసినా విజయశేఖర్ రెడ్డి (పెద్దబాబు) తన పెద్ద కొడుకంటూ ఆప్యాయంగా హత్తుకు పోతున్నారు పెద్ద మనుషులు. ఉదాహరణకు నందలూరు మండలంలో ఏ ఇంటికి వెళ్ళినా పెద్దబాబు పేరు వినగానే సహాయానికి మారుపేరుగా పిలుచుకుంటున్నారు . పండగ వస్తే చాలు తానే అన్నీ దగ్గరుండి చూసుకుంటూ ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తూ అదే తనకు ఆనందం అంటూ సాగిపోతున్నారు మేడా విజయశేఖర్ రెడ్డి. యువత క్రీడలలో అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు ఆయన చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అంటున్నారు మండల క్రీడాకారులు. ఎన్నో సంవత్సరాల నుండి నందలూరులోని అరవపల్లె క్రీడా మైదానానికి ప్రహరీ గోడ నిర్మిస్తామని చెప్పిన నాయకులు మాటలే తప్ప చేతలు లేవని, పెద్దబాబు వచ్చి రాగానే చెప్పిన మాట నిలబెట్టుకునే సేవకుడిగా, చెప్పి చెప్పగానే ప్రహరీగోడకు తన వంతు సాయం అందించి నిర్మాణ పనులు దగ్గరుండి చేపట్టి క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకుడిగా నిలబడినాడని కొనియాడుతున్నారు మండల క్రీడాకారులు. నందలూరు రైల్వే కేంద్రంలో రైళ్ల నిలుపుదల కోసం తాను చేసిన కృషి మరువలేనదంటున్నారు మండల ప్రజలు. ఇలా రాజంపేట నియోజకవర్గంలో ఎక్కడికెళ్ళినా తనకంటూ ప్రజల మనసులలో ఒక ముద్ర వేసుకున్నారు మేడా విజయశేఖర్ రెడ్డి. రాజంపేట నియోజకవర్గంలో ఎక్కడికెళ్ళినా నీరాజనాలు అందుకుంటూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరిని తనలో కలుపుకుంటూ ముందుకు వెళ్ళడం తనకే సాధ్యమని అంటున్నారు నియోజకవర్గ ప్రజలు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చి మరే పార్టీలో చేరకుండా మానవ సేవే తన అజెండాగా ప్రజలో మమేకమవుతున్న మేడా విజయశేఖర్ రెడ్డి రాజకీయాలలో వచ్చి ప్రజల సేవకుడిగా మరెన్నో సహాయ కార్యక్రమాలను ప్రజలకు అందించాలని నందలూరు మండల ప్రజలతో పాటు రాజంపేట నియోజక వర్గ ప్రజలు కోరుతున్నారు.

కమలాపురం నియోజకవర్గ కాపు కన్వీనర్‌గా జొన్నలగడ్డ సురేష్



విశాలాంధ్ర - కమలాపురం : నగరానికి చెందిన జొన్నలగడ్డ సురేష్ రాయల్ ను కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం కాపు కన్వీనర్ గా నియమించినట్లు రాష్ట్ర కాపు జే.ఏ.సి. చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు మరియు కడప కాపు జే.ఏ.సి. కన్వీనర్ బండి ప్రతాప్‌లు తెలిపారు. ఈ సందర్భముగా జొన్నలగడ్డ సురేష్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నియోజకవర్గ కాపు కన్వీనర్ గా నియమించినందులకు జే.ఏ.సి.చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు, కాపు జే.ఏ.సి. కన్వీనర్ బండి ప్రతాప్‌లకు తమ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు నియోజక వర్గంలోని ప్రతిఒక్క కాపు సోదర సోదరీమణులను కలిసి, వారికి స్థానికంగా ఉన్న సమస్యలపై తమ అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని అన్నారు. నాకు అప్పగించిన భాధ్యతలు తన వంతు కృషిచేస్తానని తెలిపారు.

శ్రమించే తత్వంతో విజయ శిఖరాలు

వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

విశాలాంధ్ర-కడప వైవీయూ : క్రమశిక్షణ నిరంతరం శ్రమించే తత్వం విద్యార్థులను అత్యున్నత స్థానానికి చేర్చుతుందని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ అన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమం విశ్వవిద్యాలయంలోని గురుకులంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోకి ప్రవేశించే విద్యార్థులు ఒక ఉన్నతమైన ఆశయంతో ఇక్కడ ప్రవేశం పొంది ఉంటారని ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు కోర్సు పూర్తిచేసుకొని వెళ్లగానే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అయితే అందుకు తగ్గ నాలెడ్జిని ఇక్కడ పొందే ప్రయత్నం చేయాలన్నారు. జాతీయ విద్యా విధానం-2020 గురించి వివరించారు. ప్రధానాచార్యులు ఎస్.రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లో లభించే విద్యార్థుల సౌకర్యాలతో పాటు ఎలా మసలుకోవాలో తెలిపారు. ఉప ప్రధానాచార్యులు టి. శ్రీనివాస్ మాట్లాడుతూ వైవియూలో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎంబీఏ కోర్సులు ఏఐసిటియు నిబంధనల మేరకే ఉన్నాయని వివరించారు. పరిచయ కార్యక్రమానంత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంసీఏ సహా ఆచార్యులు డా. కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు బి.సుశీల్ కుమార్, పి. కృష్ణయ్య, డా. కె.హనుమంతు నాయక్, సి.వి. నారాయణరెడ్డి, సి.శ్వేత, జి.అమృతవల్లి, శివ జ్యోతి, బి.సుశీల్ కుమార్, ఎస్ రాజరాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

12వ వార్డులో అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా వార్డులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవిలు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ వైస్‌చైర్మెన్ మా తమ్ముడు సీఎస్ ఖాజా వార్డులో రూ.34లక్షలతో సుందరాచార్యుల వీధిలో డ్రైనేజీ పనులను చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. 12వ వార్డులో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే పట్టణంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దాదాపు రూ.150కోట్లతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు భూమిపూజ చేసేందుకు హోంమంత్రి తానేటి వనిత, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ అవినాష్ రెడ్డి చేతులమీదుగా గురువారం భూమిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు బంగారురెడ్డి, సీఎస్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి -సైకో పాలనలో రాష్ట్రం అతలాకుతలం

భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో దేశం నేతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రం బాగుపడాలంటే అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నాయకులు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర బుధవారం సాయంత్రం కడప నగరం అలంఖాన్ పల్లెకు చేరుకుంది అక్కడ తెలుగుదేశం నాయకులు స్వాగతం పలికి టిడిపి సీనియర్ నాయకులు అలం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి స్థానిక 49 వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు వరదరాజు రెడ్డి, సీఎం సురేష్ నాయుడు, హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాసరి నగర అధ్యక్షుడు శివకొండారెడ్డిలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి ప్రజలకు సంక్షేమం సమృద్ధిగా దొరుకుతుందని అన్నారు. సైకో జగన్ అధికారంలో రాకముందు ఓ మాట అధికారంలోకి వచ్చాక మాట మార్చి మరో మాట మారుస్తున్నాడని అలాంటి జగన్ను రానున్న ఎన్నికల్లో మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మహానాడులో చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలతో జగన్ పార్టీ బెంబేల్లిత్తుతుందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నిబంధనలు లేని సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. కాబట్టి ప్రజలు మరోసారి మోసపోకుండా జగన్ ఇంటికి పంపించాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎన్నుకోవాలని అన్నారు. బస్సు యాత్ర నగరంలోని ప్రధాన కూడళ్లో నుండి కార్యకర్తలు ప్రజలు వెంటరాగా వైభవంగా బస్సు యాత్ర జరిగింది.

సంబంధం లేని ఆన్లైన్ పనులు ఆశాల దగ్గర చేయించరాదు:ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజవర్గంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల నుండి వారికి సంబంధంలేని ఆన్లైన్ పనులు ఆశల దగ్గర చేయించరాదని జిల్లాలో కొంతమంది మెడికల్ ఆఫీసర్లు అత్యవసర పరిస్థితుల్లో ఆశా కార్యకర్తలకు లీవులు ఇవ్వకుండా బెదిరింపులకు గురిచేస్తున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎన్నో ఏళ్ల తరబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన సర్వేలు పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయకుండా ప్రభుత్వాలు వారి నుండి గొడ్డు చాకిరి చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఆశా కార్యకర్తలు అరా కోరా చదువులు చదివి చాలామంది ఆశా కార్యకర్తలుగా ఉంటున్నారని అలాంటి వారికి ఆన్లైన్ యాప్ లు పెట్టి అప్లోడ్ చేయాలని లేకపోతే ఉద్యోగాలు మానేయండి అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆన్లైన్ యాప్ ల అప్లోడ్ కు సంబంధించిన శిక్షణ ఆశా కార్యకర్తలకు మెడికల్ అధికారులు ఇవ్వాలని కోరారు. ఆన్లైన్ వర్క ఆశాలకు సంబంధం లేదని ఫీల్డ్ వర్క్ సంబంధించిన సర్వేలు ఇతరత్రా పనులు మాత్రమే చేయించాలని కోరారు. ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవులు ఆశాలకు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరారు. 3000, 4000 ఉన్న జనాభా కు ఒక ఆశా కార్యకర్తనే నియమించి పని వారం పెంచారని 1500 ఉన్న జనాభా కు ఒక ఆశా కార్యకర్తను నియమించి పని భారాన్ని తగ్గించాలని కోరారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన విషయాల్లో మెడికల్ అధికారులు ఏఎన్ఎమ్స్ మాత్రమే కుర్చీల్లో కూర్చోని ఆశా వర్కర్స్ ను కింద కూర్చోబెట్టి మెడికల్ ఆఫీసర్లు అంశాలను అవమానిస్తున్నారని తెలిపారు.

రావణకాష్టంలా ఆంధ్రప్రదేశ్

కడప పార్లమెంట్ టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా

విశాలాంధ్ర- కమలాపురం : రావణకాష్టంలా ఆంధ్రప్రదేశ్ మారిందని కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా పేర్కొన్నారు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరంలో టీడీపీ సానుభూతిపరులైన కృష్ణ మాస్టారుని వైస్సార్సీపీ సైకోలు వాహనంతో గుద్ది, వాహనానికి కట్టి ఈడ్చుకొని వెళ్లి , కళ్ళలో పొడిచి, కళ్ళతో చావబాది చంపినా, కౌన్సెలింగ్‌కి పిలిచారని ఒక్క దళిత ఎస్సై పై పోలీస్ స్టేషన్లోనే చెయ్యి చేసుకున్న వైఎస్సార్సీపీ నాయుడుపై చర్యలు తీసుకోకపోక 2 గంటలలోనే విడిపించడం, దారుణం గ్రామ వాలంటీర్లు రౌడీల లాగా రేపిస్ట్ లాగా, దొంగల లాగా తయారు అయ్యి ఉమ్మడి చిత్తూర్ జిల్లాలో మైనర్ అమ్మాయిని రేప్ చెయ్యడం, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇంట్లో చొరబడి మహిళా మెడలోని గొలుసుని లాకొని పరారైన వాలంటీర్, ఉమ్మడి కర్నూల్ జిల్లాలో అమ్మ, కూతురుని కిడ్నాప్ చెయ్యడం రాష్ట్ర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అక్కని ఏడుపిస్తున్నాడని అడ్డం పడిన తమ్ముడిని అతి కిరాతంగా పెట్రోల్ పోసి తగలపెట్టిన వైస్సార్సీపీ నాయకుడిని ఇంత వరకు కనీసం పార్టీ నుండి కూడా సస్పెండ్ కూడా చెయ్యని వైనం ఒంగోలులో గిరిజన యువకుడి పైన రక్తం వచ్చినట్టు కొట్టి నోట్లో ఉచ్చ పోసిన ఇలాంటివి ఎన్ని సంఘటనలు జరుగుతున్నా ముఖ్యమంత్రి గారికి కనీసం కొద్దిగా అయినా బాధ ఉందో లేదో అర్థం కావడం లేదు. ఒక్క మనిషిగా అయినా కనీసం స్పందించకుండా తప్పులు చేసిన వారి పైన కనీస చర్యలు తీసుకోలేని పరిస్థితిలో మన ముఖ్యమంత్రి గారు వుండి, ఆంధ్రప్రదేశ్ ని మరో బీహార్ లాగా తయారు చేసి కూడా 175 కి 175 సీట్లు వస్తాయి ఎలా అంటున్నారో ఆయనకే తెలియాలి. ఇలాంటి ముఖ్యమంత్రి వుంటే ఏంటి లేకుంటే ఏంటి. ఇప్పటికి అయినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మేలుకొని కులాలతో, మతాలతో, రౌడీ మూకలతో పరిపాలన చేసే ఈ సైకో ముఖ్యమంత్రిని , వైస్సార్సీపీ నాయకులని ఇంటికి పంపి రాష్ట్రాన్ని విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ముందుకు తీసుకుపోయే నాయకుడు లిమన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందని ఆయన తెలిపారు అంతే కాకుండా కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి నీ అత్యధికంగా ఓట్లతో గెలిపించాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవ రెడ్డి, మండల బీసీ నాయకులు గుజ్జులా నారాయణ, గండి నారాయణ, సుబ్బారెడ్డి, మాబు, రమణారెడ్డి, గంగవరం ప్రసాద రెడ్డి పాల్గొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్ పరిశీలన

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా వాటర్ గండిలోని పంప్ హౌస్ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం కడప నగరపాలక సంస్థ మీటింగ్ హాల్ నందు వాటర్ వర్కర్స్ మరియు స్ట్రీట్ లైట్ సిబ్బంది వారితో సమావేశంలో పాల్గొన్నారు. వాటర్ గడ్డి పంప్ హౌస్ వద్దనుండి నగరానికి వచ్చు డివిజన్ల వివరాలను పరిశీలించారు అనంతరం అక్కడి పంపు హౌస్ లో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి అక్కడి ఉన్నటువంటి బోర్ వెల్స్ మరియు వాటర్ ట్యాంక్ కెపాసిటీ ల యొక్క వివరాలను పరిశీలించారు. నగరం నందు ఏఏ ప్రాంతాలకు నీటి సరఫరా అందించు సమయాలను మరియు నీటిలో కలిపే క్లోరిన్ యొక్క వివరాలను పరిశీలించారు. ప్రతిరోజు ప్రజలకు నీరు అందించే విధంగా కృషి చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. అనంతరం కడప నగరపాలక సంస్థ నందు వాటర్ వర్కర్స్ మరియు ఎలక్ట్రిక్ వర్కర్స్ సమావేశంలో భాగంగా అమృత్ కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ లింగంపల్లి నందు నూతనంగా నిర్మిస్తున్నటువంటి కలెక్షన్ వాల్ పనులను వాటికి కేటాయించిన సమయానికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమృత్ స్కీం నందు ఏర్పాటు చేసినటువంటి ఈ ఎల్ ఎస్ ఆర్ లను సంబంధించిన నెట్వర్క్ ప్రణాళికలను అందజేయు విధంగా చర్యలు తీసుకోవాలని అక్కయ్యపల్లి నుండి మరియాపురం ప్రాంతానికి సంబంధించి వాటర్ కనెక్షన్స్ ఇవ్వాలని ఇంజనీరింగ్ బాగా అధికారులకు సూచించారు. నార్త్ జోన్ నందు మాసాపేట నుండి ఏర్పాటు చేసినటువంటి 300 పైప్ లైన్లలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంటర్ కనెక్షన్ కి సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయు విధంగా ఇంజనీరింగ్ విభాగా అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వీధి దీపాలనందు ఎటువంటి సమస్యలు ఉండకుండా ప్రతిరోజు పరిశీలించవల సిందిగా లైటింగ్ విభాగా అధికారులకు ఆదేశించారు.

గ్రామపంచాయతీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గత కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలు ఎంతో అభివృద్ధి చెంది కళకళ లాడాయని, ప్రస్తుతం బిజెపి పాలనలో గ్రామాల అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లి గ్రామాలు వెళవెళబోతున్నాయని డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. త్రాగడానికి నీరు, నడవడానికి సిమెంట్ రోడ్లు, మురికి నీరు వెళ్లడానికి కాలువలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అనారోగ్యం పాలు అవుతున్నారని ఆయన అన్నారు. రాయచోటి మండల చెన్న ముక్క పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని సఫుర మసీదు, మహబూబ్నగర్ ప్రాంతంలోని పలువీధుల్లో బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీ నేతలతోకలసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ పట్టణ అధ్యక్షుడు శర్వాణి ఫారుక్, జిల్లా మైనార్టీ సెక్రటరీ యహియాబాష, పట్టణ యువజన నాయకుడు ఫయాజ్ భాష, మన్సూర్ విక్టోరియాన్, ఆఫీజుల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అంతర్జాతీయ ప్రశంసలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న సంస్కరణలకు అంతర్జాతీయంగా ప్రశంసలు లభిస్తుండడం హర్షనీయమని అధికార వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ న్యూయార్కులోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన బడుల ఆధునీకరణ పనులకు సంబందించి పోస్టర్ల ఆవిష్కరణకు నోచుకోవడం, దానికి ప్రశంసలు దక్కడం జరిగిందన్నారు. విద్యార్థులకు ల్యాబ్‌టాప్‌లు, విద్యాకానుక, గోరుముద్ద, పిల్లలకు పౌష్టికాహారంతో పాటు బాలికా విద్య, పాఠశాలల్లో వసతులు, డిజిటల్ బోధనకు అభినందనలు దక్కాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం నాయకులు బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి మారు పేరు జగనన్న

గడప గడపలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: అభివృద్ధి,సంక్షేమానికి మారు పేరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని,మాట తప్పని నాయకుడిగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో దేశానికే జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు మండలం అరవీడు గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటిటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ మహిళలును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. మరో మారు జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగ భూషణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి,సర్పంచ్ రెడ్డమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణి,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మా అమర్నాథ్ రెడ్డి,మండల జె.సి.ఎస్ కన్వీనర్ లు ఖాదర్ మోద్దీన్(ఎస్.కె),వెంకట రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ నిజాం వలి,సచివాలయ కన్వీనర్ శంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ హరినాధ రెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, గడ్డం రెడ్డెప్ప రెడ్డి,వెంకటాద్రి, బ్రహ్మానంద రెడ్డి,శేఖర్ రెడ్డి, ,వైసీపీ మండల యూత్ కన్వీనర్ రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: డాక్టర్ వైయస్సార్ ఉద్యాన కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వైయస్సార్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రూత్ బెనర్జీ బుధవారం పాత్రికేయులకు తెలిపారు. భారత ప్రభుత్వం క్రీడలు యువజన సర్వీసులు మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18న మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని నెహ్రూ యువ కేంద్రంలో జిల్లా స్థాయిలో హోరా హోరీగా ఉత్కంఠ భరితంగా జరిగిన వివిధ రకాల పోటీలలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి పోటీలకు అర్హత సాధించారన్నారు. కవిత్వంలో ఆమన్ కుమార్ వర్మ మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యాడన్నారు. మొబైల్ ఫోటోగ్రఫీలో తీయాన దాస్, వ్యాచరచనలో టి విద్యాదరి, పెయింటింగ్ లో ఎస్. వెన్నెల, గ్రూప్ డ్యాన్స్ లో వి.మౌనిక, వి.నిఖిత, ఎం. వర్షిత, వెంకటజ్యోతి, ఏ. అనన్యశ్రీ, నమిత, నారాయణ బృందం బహుమతులు సొంతం చేసుకున్నారన్నారు. ఈ పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచిన వాలంటీర్లను, వారికి సహకరించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను ఉద్యాన కళాశాల అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్లు ఎం రామయ్య, ఏ నిచ్చల, టివి సురేంద్ర నాథ్ రెడ్డి, వై రవిశంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర -రాజంపేట: ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలల్లో వెలుగులు నింపేందుకు మరియు వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు స్పందన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నీరు గట్టు హరిబాబు ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. అందులో భాగంగానే రాజంపేట డివిజన్ కేంద్రంలోని పుల్లంపేట మండలంలోని వత్తలూరు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి మల్లెం వారి పల్లి గ్రామ నివాసి అయిన పొట్ట పోగుల వెంకటయ్య సతీమణి నరసమ్మకు వెన్నుపూస దెబ్బతిని ఆర్థికంగా చితికిన కుటుంబానికి బుధవారం స్పందన ట్రస్ట్ చైర్మన్ నీరు గట్టు హరిబాబు, ట్రస్ట్ అడ్మిన్ దిలీప్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్ద రామి రెడ్డి, ట్రస్ట్ సభ్యులు నిలీష్ కుమార్ శంకర్ శివ సమక్షంలో వృద్ధ మహిళలకు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా నెలకి సరిపడానటువంటి సరుకులను వారికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నీరు గట్టు హరిబాబు మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే సూక్తితో మాకు తోచిన విధంగా మా ట్రస్ట్ నోటీసు కొచ్చిన ప్రతి సమస్యకి స్పందిస్తూ, ప్రతి నెల ఒక కుటుంబానికి బాసటగా నిలవాలి అనేటువంటి నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు సహకరించిన ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళకు రక్తదానం



విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాయచోటి పట్టణం కొత్తపేటకు చెందిన అలేఖ్యకు రక్తనాళాలు తక్కువగా ఉంటే రక్తదానం చేసినట్లు రాయచోటి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు అని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ అన్నారు. గర్భిణీ మహిళకు రక్తం అవసరం కావడంతో వైద్యులు సూచనల మేరకు మహిళ బంధువులు మైనుద్దీన్‌ను సంప్రదించగా ఆయన వెంటనే సుజెల్ అనే యువకుడుచే బీ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు జున్ను, ఖిజర్, సుహెల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

శ్రావణమాసోత్సవాలను విజయవంతం చేయాలి: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలోని గండి క్షేత్రంలో వచ్చే నెలలో నిర్వహించనున్న శ్రావణ మాసోత్సవాలను విజయంతం చేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గండిక్షేత్రంలో బుధవారం ఈ అంశంపై ఈవో ముకుందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 17వ తేదీ నుంచి శ్రావణమాసం ప్రారంభమవుతోందన్నారు. ఏటా శ్రావణమాసంలో నాలుగు లేదా ఐదు సోమవారాలు నిర్వహించే ఉత్సవాలకు స్థానికంగానే కాకుండా సుదదూర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివస్తారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం దేవాదాయశాఖ ఉద్దేశమన్నారు. ఆర్డీవో వెంకటేసులు మాట్లాడుతూ గండిక్షేత్రంలో నిర్వహించే శ్రావణమాసోత్సవాలను తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈవో ముకుందరెడ్డి మాట్లాడుతూ గండి శ్రావణమాసోత్సవాలలో మూడు, నాలుగు శనివారాలల్లో లక్షలాది మంది భక్తులు వీరాంజనేయస్వామి వారిని దర్శించుకుంటారన్నారు. భక్తుల తొక్కిసలాట జరుగకుండా ఉండేందుకు స్వచ్ఛందసంస్థలు, విద్యాసంస్థల నుంచి సహకారం కూడా తీసుకుంటామన్నారు. ఈ ఉత్సవాలను జయప్రదం చేసేందుకు భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాఘువేంద్రప్రసాద్, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, ఎంపీటీసీ శాంతమ్మ, తహశీల్దార్ రాజనరసింహ, ఎంపీడీఓ శివారెడ్డి, మెడికల్ ఆఫీసర్ వాణి, ఎస్ఐ రంగారావు, ఏడీఈలు శ్రీకాంత్, రమేష్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విజయభాస్కర్‌రెడ్డి, ఫైరాఫీసర్ కొండారెడ్డి, ఏపీజీబీ మేనేజరు అశోక్, వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, అర్చకులు కేసరి, రాజా పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే
మొత్తం 3815 ధృవీకరణ పత్రాలు జారీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : యర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని 18,19 వార్డులకు సంబందించి 9వ సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి దరఖాస్తుదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. సురక్ష ద్వారా ప్రజలకు అవసరమైన ప్రయోజనాలను చేకూర్చడం జరుగుతోందన్నారు. అంతకుముందు వైసీపీ శ్రేణులు బాణాసంచా పేలుళ్లతో నాయకులకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేతలను దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. కాగా పట్టణంలో 9 సచివాలయాలు ఉండగా వీటి పరిధిలో 3815 ధృవీకరణ పత్రాలు ఎటువంటి సేవా రుసుం లేకుండా దరఖాస్తుదారులకు సురక్ష కార్యక్రమం ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు వెంకటశివప్రసాద్, లక్ష్మీఈశ్వరి, 19వ వార్డు ఇన్‌చార్జి సానేపల్లి మధుసూదన్‌రెడ్డితో పాటు కేవీ సుబ్బారెడ్డి, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, దాసరి నారాయణరెడ్డి, మహమ్మద్‌ఆలీ, రాజవర్ధన్‌రెడ్డి, బొగ్గుల ప్రసాద్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, ఎరుగుడుపాడు సుదర్శన్‌రెడ్డి, నాని, ఓబుల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జక్కు చెన్న కృష్ణారెడ్డి, మున్సిపల్ ఆర్ఓ గంగిరెడ్డి, మేనేజర్ పుల్లయ్య, ఏఈ సురేష్, సీఓ వసంత్, లక్కా సురేష్‌రెడ్డి, చాంద్‌బాష పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ముస్లిం నేతలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ ముస్లిం మత పెద్దలు, మౌళీలు, ఖాజీలు, ముఫ్తిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రొద్దుటూరు నుంచి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మైనార్టీ నాయకుడు వీఎస్ ముక్తియార్ పాల్గొన్నారు. ముస్లింలు అందరూ కలిసి చంద్రబాబును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న 'యూనిఫాం సివిల్ కోడ్' బిల్లును వ్యతిరేకించాలని, ముస్లింలకు అండగా నిలబడాలని 2024లో ఖచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. జాతీయ నాయకులు కాబట్టి ముస్లింల సమస్య గురించి దేశవ్యాప్తంగా చర్చించాలని చంద్రబాబును కోరారు. మీరు ముస్లింల వైపు నిలబెడితే ఆంధ్రాలోనే కాదు భారతదేశ ముస్లింలంతా మీకు అండగా ఉంటారని చంద్రబాబుతో అన్నారు. దీనికి చంద్రబాబు స్పందిస్తూ తాను ముస్లింలకు అండగా ఉంటానని, ఎటువంటి సమస్యనైనా ఎదుర్కుంటామని హామీ ఇచ్చారు. ఈ సదస్సుకు ముస్లిం మాజీ మంత్రి ఎన్ఎండీ ఫారుక్, మాజీ శాసనమండలి చైర్మెన్ షరీఫ్, మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్ బాష, చాంద్‌బాష, జలీల్‌ఖాన్, మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షులు ఫారుక్ శుబ్లీతో పాటు అన్ని జిల్లాల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

ఇండియా ఏర్పాటు శుభపరిణామం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేశంలో అరాచక పాలన సాగిస్తున్న, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా 26 ప్రతిపక్ష పార్టీలు కలిసి ఏర్పాటుచేసిన "భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా) భారతదేశానికి, దేశ అభివృద్ధికి శుభ పరిణామం అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ దేశంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఎన్డీఏ ప్రభుత్వంతో దేశంలోని యువత రైతులు సామాన్య ప్రజలు చిన్నపాటి వ్యాపారస్తులు విసిగి వేసారి ఇబ్బందుల పాలయ్యారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమిని ఓడించి, ఇండియా కూటమి ప్రభుత్వం హస్తగతం చేసుకోవడం ఖాయమని అప్పుడు సామాన్య ప్రజల కలలు సాకారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా ప్రత్యేక హెూదా సాధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా) ద్వారా రాబోయే రోజుల్లో దేశం ముందడుగు వేస్తుందని, ఎన్డీఏ పాలనలో భారతదేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఆలోచించి, ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అడ్వకేట్ భవన ఏకాదశి రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్ పాల్గొన్నారు.

మహిళా పోలీసుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కడప : బాల్య వివాహాలు అరికట్టడంలో, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని జిల్లా ఎస్.పి అన్బురాజన్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఇటీవలి కాలంలో విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరచిన 30 మంది మహిళా పోలీసులను అభినందించి ప్రశంసా పత్రాలు అందచేశారు. ఆయా వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో విధులు నిర్వర్తించే మహిళా పోలీసులు స్కూల్ డ్రాప్ ఔట్స్ గుర్తించి తిరిగి స్కూళ్లలో చేర్పించేలా కృషి చేయడం, ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యక్రమాల గురించి క్షేత్ర స్థాయిలో ఆరా తీసి ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో ముస్ముందు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి ప్రవీణ్ కుమార్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, 'దిశ' డి.ఎస్.పి రమాకాంత్, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి నాణ్యమైన విద్య
కడప మండల ఎంఈవో-2 ఎస్.ఇర్షద్ అహ్మద్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థలోని మునిసిపల్ కార్పొరేషన్ ఉర్దూ స్కూల్ వక్కల్ పేటలో ఎస్టియు జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎస్.నజీబుల్లా ప్రోత్సాహంతో స్కూల్ విద్యార్థులకు పలకలు, పెన్స్ పంపిణీ కార్యక్రమం జరగింది.. ఈ సందర్భంగా ఎంఈవో-2 ఇర్షద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో అన్నీ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.. క్వాలిఫైడ్ టీచర్స్‌తో మంచి విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పిల్లలను ప్రతి రోజు సక్రమంగా బడికి పంపాలన్నారు. ప్రభుత్వ బడిలో మంచి చదువుతో పాటు సంస్కారం అందుతుంది. అనంతరం విద్యార్థులకు పలకలు పెన్స్ పంపిణీ చేశారు.. విద్యార్థులుకు అక్షరభ్యాసం చేయించారు. స్కూల్ హెడ్ టీచర్ మరియు ఎస్. టి.యు జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎస్.నజీబుల్లా మాట్లాడుతూ ప్రతీ రోజు కచ్చితంగా జగన్న జెవికె కిట్‌లో ఇచ్చిన (యూనిఫాం, షూ, బెల్ట్, స్కూల్ బ్యాగ్) కచ్చితంగా వేసుకుని రావాలి అని మరియు ప్రతి విద్యార్థి సక్రమంగా బడికి వచ్చి 100% అటెండెన్స్ ఉండాలని బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నగర శాఖ అధ్యక్షుడు ఎస్.సాదిక్ అలీ, ఎస్ఎంఎస్ చైర్మన్ సల్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీల జోలికొస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తాం:ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లలో కెళ్ళి 2 వీడియో కెమెరామెన్లను తీసుకెళ్లి నానా రాద్ధాంతం చేస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి ముందు రాష్ట్రంలో తరలిపోతున్న బియ్యం గురించి పట్టించుకో అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి బాదుల్లాలు అన్నారు. బుధవారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లలో వీడియో కెమెరాలు తీసి అంగన్వాడీ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో నాసిరకమైన నూనె, చిన్న గుడ్లు, బియ్యం సరఫరాలపై ఫిర్యాదు చేసిన ఏ ఏజెన్సీపైన కూడా చర్యలు తీసుకోకపోవడానికి ఏజెన్సీల దగ్గర మీరు ఎంత లంచం తీసుకున్నారు అని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లలో అవకతవకలు ఉంటే సరి చేయాలి కానీ వీడియోలలో చిత్రీకరించి యూట్యూబ్‌లో పెట్టి క్యాష్ చేసుకోవడం సరికాదు అన్నారు. అంతేకాకుండా వారి అడ్మినిస్ట్రేషన్లు తలదూర్చి రికార్డులు పరిశీలించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఫుడ్ కంట్రోల్ పరిధిలో జరుగుతున్న వాటిని పక్కనపెట్టి అంగన్వాడీలపై నీ ప్రతాపం చూపడం ఏంటి అని ప్రశ్నించారు. అంగన్వాడీలు ఉదయం నుండి సాయంత్రం వరకు అదనపు పనిని కూడా లెక్కచేయకుండా పనిచేస్తుంటే వారిపై మీ ప్రతాపం చూపడం సరికాదు అన్నారు. రాష్ట్రంలో అన్నింటిలో కల్తీలు జరుగుతున్నాయి వాటిపై మీరు ఏనాడైనా దృష్టి సాదించారని ప్రశ్నించారు. వాటిని వదిలేసి అంగన్వాడీ సెంటర్లు మధ్యాహ్న భోజనం పథకంపై మీరు దాడి చేయడం సరికాదన్నారు. మీరు మీ హెూదాను మరిచి అధికారులను యూజ్లెస్ ఫెలో అనడం కూడా సబబు కాదని అన్నారు అధికారులను అలా మాట్లాడడం నీకు ఎవరు హక్కించారని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే మీరు మీ కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్న 100 లా ది ఎకరాల భూమి నీ దానికి సంబంధించిన వివరాలను బయట పెడతామన్నారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కమిషన్లు తీసుకున్నావో బయట పెడతామని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా అంగన్వాడీ సమస్యలపై ఏమైనా ఉంటే సాల్వ్ చేయాలి కానీ దుష్ప్రచారం చేయకూడదు అన్నారు.

మండల స్థాయి అధికారులు హాజరయ్యేనా..!
తీర్మానాలతో సరి -గైర్హాజరైన వారిపై చర్యలు శూన్యం -బాధ్యతారాహిత్యంతో పలువురు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక సంస్థలే కీలకం. ఇలాంటి వాటి మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. స్థానిక సంస్థలు బలోపేతం అయ్యేలా పాలకులు, అధికార యంత్రాంగం ఈ వ్యవహారంలో నిబంధనలను పక్కకు రాజేసి వ్యవహరిస్తున్న ఫలితంగా ఉద్దేశించిన మేరకు సంస్థలు లక్ష్యాలను సాధించలేకపోతున్నాయని చెప్పవచ్చు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ప్రభుత్వ శాఖలకు సంబందించిన మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాల్సిన అవశ్యకత ఉంది. ఆ మేరకు ఆయా అధికారులకు పరిషత్ యంత్రాంగం సమాచారం కూడా అందిస్తుంది. అయినప్పటికీ సమావేశాలకు కిందిస్థాయి ఉద్యోగులను పంపడమో, పూర్తిగా గైర్హాజరకావడమో జరుగుతోంది. ఎర్రగుంట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ఇది వరకే పలుదఫాలు గైర్హాజరవుతున్న శాఖల అధికారులపై తీర్మానాలు ఆమోదించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు చెప్పడం జరిగింది. అయితే ఇప్పటి వరకు ఏ శాఖ అధికారిపై కూడా శాఖాపరమైన చర్యలు లేకపోవడం గమనార్హం. దీంతో గైర్హాజరీకి అలవాటు పడ్డ వారు దుమ్మా కొడుతూనే ఉన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖకు సంబందించి పలు సమావేశాల్లో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సమాధానాలు చెప్పే వారే కరువయ్యారు. సమావేశాలకు హాజరుకావాల్సిన అధికారి లేని సమయంలో మరో ఉన్నతాధికారి రావాల్సి ఉంటుంది. కానీ సాధారణ ఉద్యోగిని పంపుతుండడంతో సభ్యుల ప్రశ్నలపై సదరు ఉద్యోగికి అవగాహన కూడా ఉండని కారణంగా అవి యధావిధిగా అపరిష్కృతంగానే నిలిచిపోతున్నాయి. మరీ ముఖ్యంగా ఐసీడీఎస్, ఆర్టీసీ, ఆర్అండ్‌బి వంటి ముఖ్యమైన శాఖల అధికారులు సైతం తరచూ దుమ్మా కొడుతుండడం గమనార్హం. సభ్యులు ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తూ సమస్యలను సర్వసభ్య సమావేశపు వేదికగా పరిష్కరించుకోవాలన్న తలంపుతో హాజరవుతారు. కానీ వీరి బాధ అరణ్యరోదనగా మిగిలిపోతోంది. ఈ పరిణామాలను గమనించిన ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ఓ సమావేశంలో గైర్హాజరవుతున్న శాఖల అధికారుల తీరుపై శాఖాపర చర్యలకు తీర్మానం ఆమోదించి పంపాలని సూచించిన నేపథ్యం కూడా ఉంది. అయినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. ఈ నేపథ్యంలో ఆయా ప్రజాప్రతి నిధులు ప్రజాసమస్యలు ప్రస్తావిస్తున్నప్పటికీ వాటికి పరిష్కారం లభించక పోవడంతో తాము ఎందుకు సమావేశాలకు రావాలో బోధపడడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్న తీరు పరిస్థితికి అద్దం పడుతోంది.

22న సమావేశం

స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22వ తేదీన మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో జరుగనుంది.ఈ సమావేశానికైనా సంబందిత అధికారులు హాజరవుతారో లేదో వేచిచూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో అనేక ప్రజా సమస్యలు నెలకొని ఉన్న నేపథ్యంలో వాటిపై చర్చించి పరిష్కార దిశగా అడుగులు వేసేందుకు సమావేశం దోహదం కావాల్సి ఉంది. ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే పడకేసిన పారిశుధ్యం కనిపిస్తోంది. రహదారులు అధ్వాన్నంగా ఉన్న తీరు చర్చకు రావాల్సి ఉంది.

21, 22 తేదీల్లో స్టాఫ్ నర్సుల నియామకాలకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర- కడప : రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత అనే సమస్య లేకుండా చర్యలు చేపడుతొంది. కడప వైద్య మరియు ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్ -4 (రాయలసీమ జిల్లాలు) పరిధిలో ఇటీవల పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ నియామకాలు చేపట్టారు. మరోమారు అధిక సంఖ్యలో నియామకాలు చేపట్టనుంది.

మొత్తం 11120 దరఖాస్తులు

ఈ ఏడాది ప్రారంభం నుంచే ప్రభుత్వం పెద్ద సంఖ్యలో స్టాఫ్ నర్స్ నియామకాలను చేపట్టింది. ఇందుకు సంబంధించి అభ్యర్థుల నుంచి మొత్తం 11,120 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులు ఆధారంగా నిబంధనల ప్రకారం జనవరి నుంచి ఏప్రిల్ వరకు మొత్తం 286 మంది అభ్యర్థులకు స్టాఫ్ నర్సులుగా నియమించారు. వారంతా తమకు కేటాయించిన స్థానాల్లో విధులను నిర్వహిస్తున్నారు.

తాజాగా 313 నియామకాలు

ప్రభుత్వం మరోమారు స్టాఫ్ నర్స్ నియామకలను చేపట్టింది. ఇప్పటికే వచ్చిన 11,120 దరఖాస్తు నుంచి అర్హులైన అభ్యర్థుల అభ్యర్థులను రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లో గల ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 313 నియామకాలను చేపడుతున్నారు. మెడికల్ అండ్ హెల్త్ రీజినల్ డైరెక్టర్ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు) పరిధిలో 90, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) ఆధ్వర్యంలో నంద్యాల మెడికల్ కాలేజీ,తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రి 149 ,ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ లో 74 మొత్తం 313 నియామకాలను చేపడుతున్నారు. పెద్ద సంఖ్యలో నియామకాలను చేపట్టడం పట్ల అర్హులైన అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనల ప్రకారం నియామకాల కౌన్సిలింగ్

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈనెల 21, 22వ తేదీల్లో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ నియామకాలను చేపడుతున్నామని, ఇందుకు సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో నిర్వహిస్తామని, కౌన్సిలింగ్‌ను కట్టు దిట్టంగా చేపడతామని డైరెక్టర్ వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రాంతీయ అధికారి కే.వి.ఎన్.ఎస్ అనిల్ కుమార్ తెలిపారు.

ఆగష్టు 6న ప్రాజెక్టుల మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర కమలాపురం : రాయలసీమలో పెండింగ్ లో ఉన్న గాలేరు-నగరి, తెలుగుగంగ, రాజోలి (కె.సి కెనాల్), హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులు, పంటకాల్వల పూర్తికి నిధులు, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామానికి త్రాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి శాశ్వత విముక్తి చేయాలని సిపిఐ దశలవారి పోరాటాలను జయప్రదం చేయాలని బుధవారం స్థానిక నగరంలోని కరపత్రాలు విడుదల లో సిపిఐ మండల కార్యదర్శి పల్లా వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 67.4 వేల చ.కీ.మీ. వైశాల్యం, 1కోటి 51లక్షల 84 వేల జనాభా, 90 లక్షల సాగుయోగ్యమైన భూమి కలిగిన రాయసీమలో తగినంత వర్షపాతం నమోదుకాక పంటలు ఎండిపోయి కరువువాతన పడటం, ఒక వేల అదును దాటి అరా కొరగా సాగుచేసిన పంటలను అకాల వర్షాలు పొట్టన పెట్టుకుంటున్నాయి. వేసవి ఆరంభంలోనే భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయి గుక్కెడు మంచినీటికోసం పదుల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. గత పది సంవత్సరాల కాలంలో సాధారణ సాగు విస్తీర్ణం 8 లక్షల ఎకరాలు దాటడంలేదంటే నీటి సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థమవుతుంది. సీమ నీటి కష్టాలు పోవాలంటే కృష్ణా జలాలు రాయలసీమకు మళ్లించాలని చేపట్టిన వీరోచిత పోరాటాల ఫలితంగా నిర్మిస్తున్న గాలేరు-నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, కె.సి కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి ప్రాజక్టులు పాలకుల నిర్లక్ష్యానికి గురై పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రాజక్టు పనులు సకాలంలో పూర్తి కాకపోవడంవల్ల అంచనా వ్యయం అమాంతం పెరిగిపోవడమే కాకుండా ప్రాజక్టులకు నీటికేటాయింపుల్లో అన్యాయం జరుగుతున్నది. అంతర్రాష్ట్ర నీటి వివాదాల చట్టం - 1956 అనుసరించి కృష్ణానది నీటి వివాదాలపై భారత ప్రభుత్వం 1969లో ఏర్పాటు చేసిన భచావత్ ట్రిబ్యునల్ 100 సం.రాల నీటి ప్రవాహం వివరాలతో 75% నీటి లభ్యత ఆధారంగా 2130 టియంసిలుగా లెక్కగట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు 811 (కోస్తాకు 378.47, రాయలసీమకు 122.70, తెలంగాణకు 247.99 టియంసిలు), కర్ణాటకకు 734, మహారాష్ట్రకు 585 కేటాయించింది. మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమయిన ఆంధ్రప్రదేశ్కు కల్పించడంతో పాటు నీటి కేటాయింపులను ఆయా రాష్ట్రాల పరిధిలో సర్దుబాటు చేసుకునే వెసులుబాటును కూడా కల్పించింది. రాయలసీమకు కేటాయించిన 122.70 టియంసిల నీటిలో 2 లక్షల 92 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన కె.సి కెనాలు 39.9, హెచ్ఎల్సికి (మైలవరం, పిబిసి) 32.50, ఎల్ఎల్సికి 29.50, బైరవానితిప్ప 4.90, గాజులదిన్నె 2,00, 98 వేల 310 ఎకరాల ఆయకట్టు కలిగిన మైనర్ ఇరిగేషన్ 13.90 టియంసిలు తుంగభద్ర డ్యాం నది నుండి రావాల్సి వుండగా డ్యాం నిలువ సామర్థ్యం తగ్గిపోవడం, ఎగువ, దిగువ కాలువలు కర్ణాటక సరిహద్దులో ప్రయాణించే క్రమంలో అవరోదాల వల్ల నికర జలాలు కూడా చివరి ఆయకట్టుకు అందని పరిస్థితి నెలకొన్నది. రాష్ట్రానికి కేటాయించిన నీటిలో ఎ సర్దుబాటు చేయబడిన శ్రీశైలం కుడికాలువకు 19 టియంసిలు, కె.సి కెనాల్ చివరి ఆయకట్టుకు 10 టియంసిలు శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తీసుకోవాలని అందుకోసం శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు అమలుకు నోచుకోకపోగా అడుగడుగునా ఉల్లంఘించబడుతున్నది. అన్నారు. ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

కాపునేస్తం కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న నాలుగో విడత కాపు నేస్తం పథకం కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు రాయలసీమ కాపునాడు యువజన సంఘం అధ్యక్షుడు కావలి కృష్ణతేజ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా 45 నుంచి 60 సంవత్సరాల వయసులోపు కాపు అర్హులైన కాపు, బలిజ, తెలగ, ఒంటరి మహిళలకు రూ.15వేలు అందిస్తుందన్నారు. ఈ క్రమంలో నాలుగో విడత ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ పథకానికి పట్టణంలో రూ.12వేలు, అదే గ్రామీణ ప్రాంతాలలో రూ.10వేలు చొప్పున నెలవారి ఆదాయం ఉండాలన్నారు. అందుకు సచివాలయం నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జతపరచాల్సి ఉందన్నారు. ఈ నెల 22వ తేదీలోపు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని కాపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

21 నుంచి భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: కర్నూలు జిల్లా యాగంటి పుణ్యక్షేత్రంలో శుక్రవారం నుంచి భాగవత సప్తాహం ప్రారంభించనున్నట్లు సీనియర్ పాత్రికేయులు యాగంటి బాలకృష్ణా రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ దఫా ఎలినో ఏర్పడిందని వివిధ కథనాలు వినవస్తున్నాయన్నారు. దీని వల్ల సంతృప్తికరమైన వర్షాలు రావనే వాదన వినవస్తోందన్నారు. అయితే లోకకల్యాణం కోసం రాష్ట్రం సుభిక్షంగా ఉండటం కోసం ఉమ్మడి వైఎస్సార్, ఉమ్మడి అనంతపురం ఉభయ జిల్లాల ఉభయుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందులో ఉభయ జిల్లాలకు చెందిన భాగవతులు, స్వామీజీలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి యాగంటి బసవేశ్వరుడి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.

చిలమకూరు బురదమయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో తేలికపాటి వర్షాలకే పలు ప్రాంతాలు బురదగుంటలుగా దర్శనమిస్తున్నాయి. సిమెంటు రోడ్లు, మురుగుకాలువలు లేని కారణంగా గ్రామంలోని సాయినగర్, గుంతబజారు, పాత ఊరు తదితర ప్రాంతాల్లో ఈ దుస్థితి నెలకొంది. వర్షపునీరు ఎటూ పోయేందుకు నీరు లేక నిలిచిన నేపథ్యంలో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నిలిచిన నీరు బురదగా మారి దుర్వాసన వెదజల్లుతూ క్రిమికీటకాదులకు ఆవాసంగా తయారై ప్రజల ఆరోగ్యాలపై పెనుప్రభావం చూపే ప్రమాదం నెలకొందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమలు వృద్ధి చెంది ప్రజలు జ్వరాల బారిన పడడం ప్రారంభమైందని వారు గుర్తు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు సత్వరం స్పందించి నీటి మళ్లింపుకు చర్యలు చేపట్టాలని స్థానిక ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మాలిక్‌బాష డిమాండ్ చేశారు.

వంతెన పనుల పరిశీలన

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక మైలవరం దక్షిణ కాలువపై నిర్మితమవు తున్న వంతెన నిర్మాణం పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సకాలంలో పనులను పూర్తి చేసి వంతెనను అందుబాటు లోకి తేవడం ద్వారా సుందరయ్య నగర్ వాసులకు శాశ్వత రస్తా సౌకర్యం కల్పించాలని సూచించారు. చైర్మన్ వెంట 4వ వార్డు అధికార పార్టీ ఇన్‌చార్జి కల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డి కూడా ఉన్నారు.

ముగిసిన జగనన్నా సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా పంచాయతీలలో జరిగిన జగనన్నా సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 11రకాల సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణి చేశారు. మండలంలో మొత్తం 14సచివాలయాలలో అర్హులైన లబ్దిదారులకు సర్టిఫికెట్లను ఉచితంగా 2910 పంపిణి చేశారు. మరి కొన్ని 180సర్టిఫికెట్లను వివిధ కారణాలతో తొలగించారు. మొత్తం వచ్చిన సర్టిఫికెట్లు 3489, 218 ఆధార్ కార్డులు సమస్య గురించి వచ్చాయని వాటిని కూడ పరిశీలన చేసి మండలంలో పంపిణి చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. మండలంలో ఉన్న సచివాలయాలలో ఈనెల 1వ తేది నుండి ప్రారంభమై 18వరకు జరిగిన జగనన్నా సురక్ష కార్యక్రమం అన్ని గ్రామాలలో సర్టిఫికెట్లు మంజూరు చేసి లబ్దిదారులకు అందచేయడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా సురక్ష కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామాలలో పర్యటించి వాలంటీర్ల ద్వారా గ్రామాలలో ఇంటింటికి తిరిగి వాలంటీర్లు 11రకాల సర్టిఫికెట్లకు అర్హులైన వారికి అందచేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 07/ఇఇ/ఆర్ఐసి/ కెడిపి/ 2023-24 తేది: 19-07-2023

వైఎస్ఆర్ జిల్లా యందు 268.30 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 12 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 24.07.2023 టెండరు స్వీకరణకు చివరి తేది: 27.07.2023 మ॥ 3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, కడప డివిజన్, కడప

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



అనుమతి లేకుండా యాసిడ్ విక్రయాల జరిపితే చర్యలు :డిఎస్పీ

విశాలాంధ్ర -రాజంపేట: అనుమతి లేకుండా దుకాణదారులు యాసిడ్ విక్రయాల జరిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ విఎన్‌కె చైతన్య అన్నారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసిడ్ విక్రయాలు జరిపేటప్పుడు వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంతాలలో ఉన్నటువంటి కళాశాలలకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. వివరాలు లేకుండా యాసిడ్ విక్రయాలు చేపట్టరాదన్నారు. ప్రతి దుకాణా దారుడు తప్పనిసరిగా రికార్డ్ నమోదు చేయాలన్నారు. రానున్న రోజుల్లో శాంతి భద్రతుల పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ నరసింహారావు, రూరల్ పుల్లయ్య, ఎస్సై ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రంధాలయాల అభివృద్ధికి చైర్మన్ మధుబాల చొరవ అమోఘం

- గ్రంధాలయాల అధికారుల కితాబు

విశాలాంధ్ర-మదనపల్లె రురల్: జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నైనారు మధుబాల చూపుతున్న చొరవ అమోఘమని పలు గ్రంథాలయాల అధికారులు కితాబునిచ్చారు.ఇందులో బాగంగా మదనపల్లి శాఖ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి,కురబలకోట గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్,బి.కొత్తకోట గ్రంథాలయ అధికారి తులసీ నాయక్,వాల్మీకిపురం గ్రంథాలయ అధికారి రమాపతి,గుర్రంకొండ గ్రంథాలయ అధికారిణి రెడ్డి, రాణిలు బుధవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో మొత్తం 71 గ్రంథాలయాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి చైర్మన్ ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఈ ఏడాది మొత్తం 49 గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం వెనుక ఆమె పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.ప్రస్తుతం గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత ఉందని,అదనపు సిబ్బంది కోసం ఆమె ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం హర్షణీయమన్నారు.గ్రంథాలయాల మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన,నూతన గ్రంథాలయాల నిర్మాణానికి స్థలాలు కేటాయింపునకు ఆమె చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు.గతంలో ఏ చైర్మన్ చేయని విధంగా నైనారు మధుబాల సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:తాహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దారు బి రామమోహన్ కోరారు.బుధవారం కోడూరు టౌన్ లోని 3 వ గ్రామసచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రెవిన్యూశాఖ పని చేస్తుందన్నారు.4 సంవత్సరాల కాలంలో 28 ప్రభుత్వ పథకాల ద్వారా 4985 మంది లబ్దిదారులకు 24 కోట్ల 29 లక్షల 6878 రూపాయలను అందించడం జరిగిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు అర్హులైన వారికి అందరికీ దశల వారిగా రేషన్ కార్డులు అందిస్తూ వస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.

వరద బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల కేంద్రానికి చెందిన తోగురుపేట గ్రామంలో అన్నమయ్య ప్రాజెక్ట్ వరద బాధితులను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ బుధవారం పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితులు వైసిపి ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో మాకు ఇంతవరకు న్యాయం జరగలేదని మలిశెట్టి వెంకటరమణ దృష్టికి తీసుకువచ్చారు. వారి కష్టాలను తెలుసుకున్న అనంతరం మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వానికి దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదని ఆ గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే మా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యత అన్నమయ్య ప్రాజెక్ట్ బాధితులకే అని ఆ గ్రామ ప్రజలకు మలిశెట్టి వెంకటరమణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర్ పంతులు ,పోలిశెట్టి శ్రీనివాసులు,చంగల్ రాయుడు,హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగంపై మండల విద్యాశాఖ అధికారి సస్పెండ్

విశాలాంధ్ర -వీరబల్లి : వీరబల్లి మండలంలో విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న గిరి వరదయ్యను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం నుండి మండల కేంద్రానికి ఆదేశాలు పంపించారని తెలిసింది. ఈయన చేసిన మూడు కోట్ల అవినీతిపై ఉపాధ్యాయులు మధు సుధన్ రెడ్డి మరికొందరు ఉపాధ్యాయులు ఉన్నత అధికారులకు గతంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఉప విద్యాశాఖ అధికారి వరలక్ష్మి విచారణ చేపట్టారు. ఈ విచారణలో అనేక అచర్యపరిచే విషయాలు విచారణలో బయటపడడం జరిగింది. పిర్యాదులో భాగంగా పాఠశాలలకు నిధులు దుర్వినియోగం చేసినట్లు రుజువు కావడం జరిగింది. ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ రిజిస్టర్లలో ఎలాంటి నమోదు చేయలేదని తేలింది అయితే మెడికల్ లీవ్ కి సంబంధించింది కానీ, ఈయల్‌లు, తదితర అంశాలను రికార్డులలో ఎటువంటి నమోదు చేయలేదని తెలిసిందన్నారు. ఆశ్చర్యం కలిగించే విధంగా చాపల మార్కెట్ మాదిరిగా ఎస్ ఆర్ లో ఉన్నాయని తెలిపారు. మరియు డిప్యూటేషన్ లో అర్హత ఉన్న ఉపాధ్యాయులను పంపకుండా అర్హత లేని ఉపాధ్యాయులను పంపించినట్లు రుజువైందనీ తెలిపారు. మరియు రెడ్డివారిపల్లి ఉన్నత పాటశాల స్కావేంజర్ కంటెంజట్ ఛార్జీలు రూ.72000లు వేరే వారి పేరు మీద మార్చుకొని స్వాహ్ చేసినట్లు రుజువు కావడం జరిగింది. అంతేకాకుండా 2018-19 విద్యా సంవత్సరంలో పాఠశాలలకు మంజూరైన నిధులకు ఇటువంటి రికార్డులు కూడా లేదని ఖర్చు చేసినట్లు రుజువయిందని తెలిపారు. 2020 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ రిజిస్టర్‌లలో అక్కడక్కడా పరిశీలించగా ఎలాంటి ఎంట్రీస్ లేదని రుజువు కావడం జరిగిందని తెలిపారు. పై విషయాలన్నిటి పైన ఉన్నతాధికారులు క్షుణ్ణంగా విచారించి రుజువు కావడంతో సస్పెండ్ చేసారు.

విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రామాపురం: విద్యార్థుల గ్లాస్ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రామాపురం మండలం కుమ్మరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెండింగ్ ఉండడంపై పాఠశాల హెచ్ఎంను, సంబంధిత వాలంటీర్లను, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, పాఠశాల సిబ్బందిని కారణాలను అడిగారు. ఎన్రోల్మెంట్ రేషియో పెండింగ్ ఉండటంపై సరైన కారణాలు చెప్పలేకపోవడంతో అధికారులు, సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న ఎన్రోల్మెంట్ రేషియోను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపవిద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు, రాయచోటి డిప్యూటి విద్యా శాఖాధికారి వరలక్ష్మి, కుమ్మర పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామాపురం మండల విద్యాధికారి రామకృష్ణుడు. ఎంపీడీవో హైదర్ వల్లి. తాసిల్దార్ అరవింద్ కిషోర్, ముక్కోటి బసిరెడ్డి వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాసిడ్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-పీలేరు: బంగారు పని చేయువారు, వ్యాపారస్తులతో పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి స్థానిక పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత కాలములో యాసిడ్ దాడులు ఎక్కువ జరుగుతున్నందున అందరూ వృత్తిరీత్యా యాసిడ్ కలిగి వుంటారు కనుక వారి వద్ద వున్న యాసిడ్ ను ఎటువంటి పరిస్థితులలో ఇతరులకు ఇవ్వరాదని సూచించారు. బంగారు షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానితుల సమాచారంవెంటనే తెలపాలన్నారు. ఎస్సై నరసింహుడు, జువెలరీ షాప్ , బంగారు పని చేసే వారు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ వంద శాతం పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష్ పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రామాపురం మండలం కుమ్మరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెండింగ్ ఉండడంపై పాఠశాల హెచ్ఎంను, సంబంధిత వాలంటీర్లను, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, పాఠశాల సిబ్బందిని కారణాలను అడిగారు. ఎన్రోల్మెంట్ రేషియో పెండింగ్ ఉండటంపై సరైన కారణాలు చెప్పలేకపోవడంతో అధికారులు, సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న ఎన్రోల్మెంట్ రేషియోను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాయచోటిలోని శ్రీనివాస, లక్ష్మి వెంకటేశ్వర ప్రైవేట్ ఐటిఐ కాలేజీలను అలాగే పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ మరియు సి.ఎస్ రాజు జూనియర్ కాలేజీలలో కూడా విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యుద్ధ ప్రాతిపదికన వందశాతం విద్యార్థులు గ్రాస్ ఎన్రోల్మెంట్ జరగాలని జీరో డ్రాప్ అవుట్స్ ఉందని అధికారులకు సూచించారు. తరగతి వారీగా ఎన్రోల్మెంట్‌పై సంబంధిత ఎంఈఓలు, మండల ప్రత్యేక అధికారులు పాఠశాల వారీగా విచారణ చేయాలని పాఠశాలలో చేరని వారిని గుర్తించి తిరిగి వారిని పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి ప్లే స్కూల్ నుంచి ఒకటవ తరగతిలోకి, 6, 8, 10వ తరగతిలో పూర్తిగా జాయిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే పదవ తరగతి ఫెయిల్ అయిన వారందరినీ తిరిగి పదిలో చేర్పించి ఎన్రోల్ చేయాలన్నారు. ఆ విధంగా చేయడం వల్ల వారికి అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజన పథకం తదితరాలు వర్తిస్తాయని చెప్పారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్‌ను పక్కా సమాచారంతో వందశాతం పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపవిద్యాశాఖా ధికారి ప్రసాద్ బాబు, రాయచోటి డిప్యూటి విద్యా శాఖాధికారి వరలక్ష్మి, కుమ్మర పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామాపురం మండల విద్యాధికారులు, ఐటిఐ మరియు జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇదెక్కడి న్యాయం సారూ

- లిఖితపూర్వకంగా డీఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు

విశాలాంధ్ర-రాజంపేట: కాసులు ఇచ్చిన వారికి న్యాయం చేసేందుకు అమాయకులైన ఓ రైతును అనేక రకాలుగా ఇబ్బందుల పాలు చేస్తూ రెవెన్యూ, పోలీసు, విద్యుత్ శాఖలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న దౌర్జన్యకాండ మండల పరిధిలోని హెచ్.చెర్లోపల్లి హస్తవరంలో చోటుచేసుకుంది. నిరక్షరాస్యుడైన ఆ పేద రైతు అధికార బలానికి నిలువలేక మరణమే శరణ్యం అంటూ భార్యతో కలిసి బుధవారం మీడియా ఎదుట పురుగుల మందు తాగేందుకు సిద్ధపడ్డాడు. వివరాల్లోకి వెళితే... రాజంపేట మండల కేంద్రంలోని చెర్లోపల్లి కు చెందిన బసిన బోయిన సుబ్బయ్య, యానాదమ్మ దంపతులు తమ గ్రామం లోనే 357, 358, 359 సర్వే నెంబర్లలో గత 25 సంవత్సరాలుగా ఐదు ఎకరాల పట్టా భూమిని సాగు చేసుకుంటున్నారు. వీరి భూమి వెనుకనే అదే గ్రామానికి చెందిన బసిన బోయిన వెంకటయ్య కు చెందిన భూమి ఉండడంతో తన పొలానికి దారి కోసం సుబ్బయ్య కుటుంబం పై అధికారుల అండతో ఒత్తిడి తీసుకురావడంతో వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం సాయంత్రం వరకు సుబ్బయ్య ను విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ లో ఉంచి సాయంత్రం ఇంటికి పంపించారని, తిరిగి ఇంటికి వచ్చే సమయానికి తన పొలం నుంచి వెంకటయ్య పొలానికి దారి నిర్మించారని, ఇదంతా రెవిన్యూ, పోలీసు, విద్యుత్తు అధికారుల అండతో వెంకటయ్య చేశాడని బాధితుడు సుబ్బయ్య ఆరోపిస్తున్నాడు. విద్యుత్ శాఖ అధికారులు గతంలో తన పేరిట పొలంలో ట్రాన్స్ఫార్మర్ నిర్మించి రాజకీయ ఒత్తిడితో నేటి వరకు విద్యుత్ సరఫరా ఇవ్వలేదని ఆరోపించారు. భూ వివాదం కోర్టులో ఉందని, కోర్టు ఉత్తర్వులు కూడా లెక్కచేయకుండా అధికారుల అండదండలతో వెంకటయ్య అక్రమాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు తమపై దౌర్జన్యానికి పాల్పడిన వీడియోలను, ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం ధ్వంసం చేశారని తెలిపారు. తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ సుబ్బయ్య దంపతులు తమ పొలంలో పురుగుల మందు డబ్బా తీసుకొని బోరుమని విలపించారు. ఇదే విషయమై సుబ్బయ్య దంపతులు బుధవారం డి.ఎస్.పి వి ఎన్ కే చైతన్య కు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించి డి ఎస్ పి చైతన్య పోలీస్, రెవెన్యూ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపి సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. కేసును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

సంక్షేమం అభివృద్ధి జగనన్న లక్ష్యం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సముక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం కోడూరు టౌన్ లోని మూడవ గ్రామసచివాలయం వద్ద తాహశీల్దారు బి రామమోహన్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా 25 కోట్ల రూపాయలు అభివృద్ధి జరిగిందన్నారు. కోడూరు పట్టణంలోని 117 కోట్ల రూపాయలు అభివృద్ధికి ఖర్చు చేశామన్నారు.వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటుతో పరిపాలనలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, తాహశీల్దారు బి రామమోహన్, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, డిప్యూటీ తాసిల్దారు అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, ఏఎన్ఎం వెంకటసుధారాణి, ఆశా కార్యకర్త విజయమ్మ, వైసిపి నాయకులు భూంపల్లి నాగరాజు, సింగమాల వినోద్ కన్నా, కొప్పల శంకరయ్య, వైఎస్ కరీముల్లా, నందాబాల, ఫారూఖ్ , ఆజాద్, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆయన నివాసంలో లక్కిరెడ్డిపల్లి , రామాపురం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మన టి.డి.పి. , ఆర్.టి.ఎస్ , టెలిగ్రామ్ బాట్ ల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుండి ఆగస్టు 21వ తేదీ వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రతి బూత్ కి వెళ్లి ఓటర్లను వెరిఫై చేసే కార్యక్రమానికి మన పార్టీ తరపు నుండి నియమించబడ్డ బూత్ లెవల్ ఏజెంట్లు కూడా వెళ్లి అభ్యంతరాలు ఉన్నచోట బూత్ లెవల్ ఆఫీసర్లకు పత్రాలు సమర్పించాలని సూచించారు. అలాగే ఆర్.టి యస్. , మన టిడిపి యాప్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు , పోల్ కోఆర్డినేటర్లు, క్లస్టర్ ఇంఛార్జిలు, ప్రధాన కార్యదర్శులు, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలు, బూత్ ఏజెంట్లు, గ్రామ కమిటీ నాయకులు, అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

విఆర్ఏ డిమాండ్స్ పరిష్కరించాలని తాహశీల్దారుకు వినతిపత్రం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తాహశీల్దారు కార్యాల యంలో చాలా కాలంగా పనిచేస్తున్న గ్రామ సహయకుల డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ బుధవారం సాయంత్రం తాహశీల్దారు కు కోడూరు గ్రామసహయకుల సంఘం (విఆర్ఎ) నాయకులు లక్ష్మికర్, నాగరాజు తదితరులు వినతి పత్రం సమర్పించారు. విఆర్ఎ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సీనియారిటీని బట్టి పదోన్నతులు కల్పించాలని, రెగ్యులర్ చేయాలని,వాచ్ మెన్, అటెండర్ పోస్టులు ఇవ్వాలని, డిఎ 1000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.తక్కువ వేతనాలతో కుటుంబ జీవనం జరగడం కష్టతరంగా ఉందన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు తక్షణం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మీ డిమాండ్స్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతానని తాహశీల్దారు బి రామమోహన్ విఆర్ఎ లకు హామీ ఇచ్చారు.

లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో అవార్డు అందుకున్న ఆనందరాజు

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం మండల పరిధిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఆర్ట్ టీచర్ డి.ఆనంద్ రాజుకు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 71 మీటర్ జాతీయ జెండాపై ఒక లక్ష బొట్టు బిల్లలతో మహాత్మా గాంధీ చిత్రాన్ని చిత్రీకరించినందుకు ఈ అవార్డు సాధించినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.వి.వరప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఆర్ట్ టీచర్ ఆనందం రాజుకు అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. అవార్డు వచ్చినందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయన్ని అభినందించారు.

పెన్షనర్లు లాభసాటి విధానాలను ఎంపిక చేసుకోవాలి

విశాలాంధ్ర-రాజంపేట : పెన్షనర్లు పాత, కొత్త విధానాలలో ఏది లాభసాటిదో ఎంచుకొని సకాలంలో ఖజానా అధికారులకు తెలపాలని రాజంపేట తాలూకా ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య సూచించారు. బుధవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ మాసం నుంచి ఆదాయ పన్నును సమాన కంతులలో పెన్షన్ నుండి మినహాయించాలని కోరారు. సంవత్సరానికి రూ 7 లక్షలు పన్ను చెల్లించే పెన్షనర్లు కొత్త పద్ధతిలో పన్ను మినహాయింపు కోరుకుంటే మంచిదని తెలిపారు. అలాగే పెన్షనర్లకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల అసోసియేషన్ కార్యదర్శి కె.వి కృష్ణయ్య, కోశాధికారి చల పతి, అసోసియేట్ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు గౌస్ ఖాన్,లక్ష్మి, నరసింహులు,సుబ్బరామయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి టిడిపి సంక్షేమ పథకాలు

కుప్పం రవిచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:- 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి టిడిపి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టిన తొలి మహిళా శక్తి మేనిఫెస్టో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి కార్యకర్తలు, నేతలు, శ్రేణులు, సిద్ధంగా ఉన్నారని మంచి మనిషి, జనం మెచ్చిన నేత, ప్రజా సేవకులు పీలేరు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాల సైతం నియోజకవర్గం అంతా పర్యటించి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల గురించి ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కుప్పం రవిచంద్ర రెడ్డి తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ముగిసిన జీవన నైపుణ్యాల శిక్షణా తరగతులు

విశాలాంధ్ర -రాయచోటిటౌన్: గత రెండు రోజులుగా డైట్ రాయచోటి నందు కడప జిల్లాలోని పిఈటి, ఉపాధ్యాయులకు జీవన నైపుణ్యాలపై శిక్షణ తరగతులను మ్యాజిక్ బస్సు వారి సౌజన్యంతో ఎస్సిఆర్టి వాళ్లు నిర్వహించడం జరిగింది. కడప జిల్లా నోడల్ అధికారి మేరీ పాల్గొని విద్యార్థులలో జీవన నైపుణ్యాలను ఎలా పెంపొందించాలి, తద్వారా వారిని తీర్చిదిద్దుకొనుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వసంత, కడప జిల్లా కార్యదర్శి అరుణకుమారి సంఘ నాయకులు రమేష్ బాబు, డైట్ లెక్చరర్లు క్రిస్మన్ పర్సన్స్ జిలాని భాష, హసీనా, శ్యామ్, ప్రణవి, శ్రీదేవి, శివ భాస్కర్ మొదలగువారు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:సంబేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు కోసం విశిష్ట సేవలు అందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ రమాదేవి తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయుడు నాగార్జున ఉపాధ్యాయులు రామ్మోహన్ ఉపాధ్యాయురాలు రాజరానెమ్మ అందించిన సేవలపై కొనియాడారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు రెడ్డన్న, నల్లమల రామంజులు, ప్రభాకర్ రెడ్డి, సంబేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్ నాయక్, రెడ్డయ్య రాజు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లి తాసిల్దారుగా మహేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి : వీరబల్లి మండల తాసిల్దారుగా బుధవారం బొమ్మవరం. మహేశ్వర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తాసిల్దారుగా పనిచేస్తున్న తులసమ్మ రాజంపేట రెవెన్యూ ఆఫీసుకు బదిలీపై వెళ్లడం జరిగింది ఆమె స్థానంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భూ శాఖ విభాగంలో తాసిల్దార్ గా పనిచేస్తూ బదిలీపై వీరబల్లి తాసిల్దారుగా వచ్చినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మండల విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరించుటకు తమ వంతు కృషి చేస్తానన్నారు మండల స్థాయి ప్రజా ప్రతినిదులు, వివిధ పార్టీ నాయకులు, ప్రజలు, తమకు సహకరించాలన్నారు. వారి సహకారంతో ఏమైనా సమస్యలు పరిష్కరించుటకు వీలవుతుందన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శ్రీహాన్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా అవ్వ కృష్ణకుమారి,నాన్న రవితేజ ,అమ్మ మీన ఆర్థిక సహాయంతో రామాపురం మండలం బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ కె.నిర్మల్ కుమార్ తెలిపారు. అనంతరం దాత రవితేజ మాట్లాడుతూ మా అబ్బాయి శ్రీహాన్ మొదటి పుట్టిన రోజు పురస్కరించుకుని మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే సంకల్పంతోనే ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి, దాత కుటుంబ సభ్యులు కృష్ణకుమారి, మీన, నవీన్ కుమార్ ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య, దేవనాద్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల శాఖఅధికారుల దాడులు

విశాలాంధ్ర -పీలేరు: పీలేరు పట్టణంలోని పలు దుకాణాల్లో లీగల్ మెట్రాలజీ గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. పీలేరు పట్టణంలోని అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ, కడప జె.రవీంద్రా రెడ్డి స్వయంగా సూపర్ మార్కెట్లు, జనరల్ స్టోర్స్ మరియు రైస్ దుకాణములు తనిఖీలు చేసి బియ్యపు బస్తాలు తక్కువ తూకము వున్నందున 5 కేసులు నమోదు చేసివారివద్ద నుండి రుసుము క్రింద రూ. 1,05,000/- లు వసూలు చేశారని తెలిపారు.

నేడు మన పీలేరులో మన కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: నేడు గురువారం మన పీలేరులో మన కిషోర్‌తెలుగుదేశం పార్టీ కార్యాలయంనికి విచేస్తున్నారని పీలేరు మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వి. శ్రీకాంత్ రెడ్డి.తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు గురువారం మధ్యాహ్నం 3గంటలకి పీలేరు మండలం తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు,గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,సెక్షన్ కమిటీలు, బూత్ ఏజెంట్లు, బూత్ కమిటీ సభ్యులకు పీలేరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మరియు ఓటర్ వెరిఫికేషన్ శిక్షణ నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : నేడు రామాపురంలోని వైఎస్ఆర్ కార్యాలయంలో జరిగే ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రజలను కోరారు. వైద్య శిబిరంలో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు 18 మంది హాజరై కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారిని జరుగుతుందన్నారు. మిగిలిన వారికి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. భోజన వసతులును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిని బస్ లో ఉచితంగా తిరుపతి వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా ఆపరేషన్లను నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలున్నవారు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

దొడ్డిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు:-మండలంలోని దొడ్డిపల్లి గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీవో మురళి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను అర్హులైన వారికి ఉచితంగా అందజేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎస్.వి.చలపతి, వైసిపి నేతలు కంభం భాస్కర్ రెడ్డి, నారే వెంకటరమణారెడ్డి, ఆర్ ఐ సుబ్రహ్మణ్యం, విఆర్ఓ సురేష్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.